APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ ఆదివారం 09 ఆగస్టు 2026 సంపుటి: 01 సంచిక :74 పేజీలు : 04 వెల: 2-00/-

## తిరుపతికి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్.. రూట్ ఫిక్స్ చేసిన రైల్వేశాఖ..



**తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు రైల్వేశాఖ మరో శుభవార్త అందించేందుకు సిద్ధమవుతోంది.**

**తిరుపతి మీదుగా ఇప్పటికే పలు వందే భారత్ రైళ్లు రాకపోకలు సాగిస్తున్న విషయం తెలిసిందే.**

తిరుపతి :తిరుమలకు వేగంగా చేరుకునేందుకు ఈ రైళ్లు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అయితే త్వరలో తిరుపతికి మరో వందే భారత్ రైలు వచ్చే అవకాశముంది. తాజాగా ట్రయల్ రన్ కూడా నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల తిరుపతి రైల్వే స్టేషన్‌లో కొత్త వందే భారత్ రైలు కనిపించింది. రైల్వే స్టేషన్‌లోని ఫిట్ లైన్‌పై ఇది ఆగింది. మిగతా..2లో

## ఢిల్లీలో డెంగ్యూ H1N1 కేసులు..



**ఢిల్లీ ఆసుపత్రులలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులతో కలిపి ఇప్పటివరకు 1,389 డెంగ్యూ కేసులు నమోదు కాగా ఎ1బీ1 కేసుల సంఖ్య 1,344కు చేరింది. ఈ రెండు ఇన్ఫెక్షన్ల వల్ల ఇప్పటివరకు ఎలాంటి మరణాలు సంభవించలేదు.**

**దీనికి సంబంధించిన లక్షణాలు, ప్రమాద సంకేతాలు, చికిత్స మరియు నివారణ మార్గాలు ఓసారి పరిశీలిస్తే..**

ఢిల్లీ వ్యాప్తంగా ఇప్పటివరకు 1,179 డెంగ్యూ కేసులు నమోదు కాగా, నగరంలోని ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న మరొక 210 మంది రోగులు రాజధాని వెలుపలి ప్రాంతాలకు చెందినవారు. మిగతా..2లో

## కేసీఆర్ చేసినన్ని యాగాలు దేశంలో ఎవరూ చేసి ఉండరు




- ముఖ్యమంత్రి రేవంత్‌కు వ్యవసాయంపై అవగాహన శూన్యమన్న కేటీఆర్
- నీటి హక్కుల పరిరక్షణ కోసం మరో ఉద్యమానికి సిద్ధమన్న కేటీఆర్
- 24 గంటల కరెంటు ఇస్తున్నట్లు నిరూపించాలని సవాల్
- ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ తీవ్ర పోరాటం చేస్తుందని వెల్లడి

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించినన్ని యాగాలు దేశంలో మరెవరూ చేసి ఉండరని

# సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు

- సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.
- భూసేకరణ, కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు.
- నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు.



హైదరాబాద్, ఆగస్టు 8 : సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. ఈరోజు (శనివారం) సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. మిగతా..2లో

## దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం



- ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన పెద్ది సుదర్శన్ రెడ్డి
- కుటుంబానికి అండగా నిలిచేందుకు కేసీఆర్ కీలక నిర్ణయం
- పిల్లల చదువు, ఆయన తల్లి బాగోగుల కోసం ఆర్థిక సాయం

హైదరాబాద్: ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పరంగా సుదర్శన్ రెడ్డి కుటుంబానికి మొత్తంగా రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆయన ఇద్దరు పిల్లలకు చెరో రూ. కోటి చొప్పున ఆర్థిక సాయం మిగతా..2లో

## దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ, చేసిందేంలేదు నీతులు మాత్రమే చెబుతుంటారు




- స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందన్న కాంగ్రెస్ అధ్యక్షుడు
- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేదని ఖర్గే విమర్శ
- రాహుల్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని ప్రశంస

ఢిల్లీ : బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్

## చైనాలో 'క్రమశిక్షణ' కేంద్రాలు.. తల్లిదండ్రుల మాట వినకపోతే నిర్బంధమే!

- చైనాలో మాట వినని పెద్దలైన పిల్లల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రాలు
- ప్రేమ వ్యవహారాలు, నిద్ర వేళల్లో తేడాల వంటి కారణాలతో బలవంతపు నిర్బంధం
- గతంలో ఇంటర్నెట్ బానిసల కోసం ఉన్న కేంద్రాలు ఇప్పుడు కొత్త రూపంలో వ్యాపారం
- ఒక యువతిని ప్రియుడి నుంచి విడదీసేందుకు బలవంతంగా కేంద్రానికి పంపిన తల్లిదండ్రులు



ఢిల్లీ : చైనాలో ఒక వింత, ఆందోళనకరమైన ధోరణి వెలుగులోకి వచ్చింది. పిల్లలు పెద్దయ్యాక తమ మాట వినడం లేదనో, తమకు నచ్చని జీవితాన్ని ఎంచుకున్నారనో భావించే తల్లిదండ్రులు.. తమ సొంత పిల్లలనే బలవంతంగా క్రమశిక్షణ కేంద్రాలకు పంపుతున్నారు. ప్రేమలో పడటం, వీడియో గేమ్‌లు ఎక్కువగా ఆడటం, నచ్చిన ఉద్యోగం చేయడం, సరైన సమయానికి నిద్రపోకపోవడం వంటి కారణాలతో కూడా ఈ కేంద్రాల్లో నిర్బంధిస్తున్నారు. ప్రముఖ ఆన్‌లైన్ మ్యాగజైన్ 'ది డిప్లొమాట్' తన కథనంలో ఈ సంచలన విషయాలను వెల్లడించింది. మిగతా..2లో

## మోదీతో సుఖ్‌బీర్ బాదల్ భేటీ.. పొత్తు పునరుద్ధరణ దిశగా బీజేపీ-శిరోమణి అకాలీదళ్ కసరత్తు

- డీలిమిటేషన్ కు మద్దతు ప్రకటించిన సుఖ్‌బీర్ సింగ్ బాదల్
- గతంలో సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన శిరోమణి అకాలీదళ్
- ప్రస్తుతం పంజాబ్‌లో మారుతున్న రాజకీయ పరిణామాలు



ఢిల్లీ: శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమైన మరుసటి రోజే కీలక రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియకు బాదల్ మద్దతు ప్రకటించారు. దీంతో, పంజాబ్‌లో బీజేపీ - అకాలీదళ్ మధ్య మళ్లీ పొత్తు పొడుస్తోందనే చర్చలు ఊపందుకున్నాయి. ప్రధానితో జరిగిన భేటీ సానుకూలంగా జరిగిందని, పంజాబ్ అభివృద్ధి, రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా కూటమి పునరుద్ధరణ దిశగా అడుగులు పడుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన అకాలీదళ్, ప్రస్తుతం పంజాబ్‌లో మిగతా..2లో

## కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు.. జగన్‌పై మంత్రి సవిత ఫైర్





- రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు.
- గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.

అమరావతి, ఆగస్టు 8: రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ..

## చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే

# నిజమనుకుంటారు

- టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు
- గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కేడర్‌కు చంద్రబాబు పిలుపు
- ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన
- డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి
- పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక
- ప్రతి ఎన్నికలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్య నిర్దేశం



అమరావతి : ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. మిగతా..2లో

## ఏపీపై ఎల్‌నినో పంజా.. కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్




- ఏపీలో ఎల్‌నినో కారణంగా తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందని షర్మిల ఆందోళన
- ప్రభుత్వం పాలనను గాలికొదిలేసిందని, రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శ
- రాష్ట్రంలో 69 శాతం వర్షపాతం లోటు ఏర్పడిందని, 50 లక్షల ఎకరాలు ప్రభావితమయ్యాయని వెల్లడి
- రైతులకు నష్టపరిహారం, రుణాల రీషెడ్యూల్ సహా పలు డిమాండ్లు
- వెంటనే స్పందించకుంటే రైతులు, ఇతర వర్గాలతో కలిసి సర్కారు వెన్ను విరుస్తామని హెచ్చరిక


# అవినీతికి నిలయాలుగా సబ్ ట్రెజరీ కార్యాలయాలు

అనంతపురం, ఆగస్టు 08( అనంత సూర్య) : ఉమ్మడి జిల్లాలోని ఉప ఖజానాశాఖ కార్యాలయంలో పని చేసే కొందరు సిబ్బందికి ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ పొందినట్లయితే ఇక పండగే. కేవలం ప్రభుత్వ ఉద్యోగే కాకుండా కాంట్రాక్టర్ బిల్లుల చెల్లింపుల్లో అందిన కాటికి దండుకోవడము అలవాటైపోయింది. ఒక్కో బిల్లు చెల్లింపుకు ఇంత మొత్తం చెల్లించాలని ఖరారు చేసినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవే కాకుండా ప్రభుత్వ వాహనాల అద్దె చెల్లింపులు, ఉద్యోగుల టిఏ డి ఏ లు, మెడికల్ రీఎంబర్స్ బిల్లులు, అడిషనల్ ఇంక్రిమెంట్లు చెల్లించాల్సిన పరిస్థితుల్లో ఆ కార్యాలయ సిబ్బందికి ఇక పండగే. ఇవ్వమంటే ఎక్కడ కొర్రి పెడతారనే భయంతో ఉద్యోగులు కూడా తోచినంతగా చేయి తడిపి తమ పనులు చక్క పెట్టుకుంటున్నారు. గత నెల ఉమ్మడి జిల్లాలో 75 మంది ఉపాధ్యాయులు మరి ఇతర శాఖల ఉద్యోగులు దాదాపు 100 కి పైగా పదవి విరమణ పొందారు. వీరికి రావాల్సిన బకాయిలు అమరావతి ఏజీ కార్యాలయం నుంచి పెన్షన్ రూపొందించి సబ్ ట్రెజరీ కార్యాలయాలకు పంపడం జరుగుతుంది. ఇక్కడ అ ఉద్యోగి సంబంధిత ఉప ఉప ఖజానా శాఖ కార్యాలయానికి వెళ్లి తమ వేలి ముద్రలని, భార్యాభర్తల ఫోటోలను ఇతర వివరాలను అక్కడ కంప్యూటర్ నందు పొందుపరచాల్సి ఉంటుంది. దీనికంతటికి దాదాపు గంటపైగా సమయం పడుతుంది. దీన్ని అలుసుగా తీసుకొని కార్యాల సిబ్బంది ఇప్పుడు సమయం లేదు ఇతర పనులు చాలా ఉన్నాయని ఏదో ఒకటి కార్యాలు చుట్టూ తిప్పడం జరుగుతుంది. లేదంటే రాబోవు రోజుల్లో ఇతరత్రా వచ్చే మొత్తాలను సంబంధించిన శాఖాధికారులే చెల్లించాల్సి ఉంటుంది. ఈ తలనొప్పులు ఎందుకని వారు అడిగిన మొత్తం చెల్లించడానికి రిటైర్డ్ ఉద్యోగులు కూడా పని త్వరగా అయిపోతుంది కదా అని అడిగిన మొత్తం చెల్లించడానికి సిద్ధపడుతున్నాడు. తమ పెన్షన్ పొందడానికి ఒక్కొక్కరు రు 10వేలు ధర నిర్ణయించినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 18 ఉప ఖజానా శాఖ కార్యాలయాలు ఉన్నాయి. అందులో కొంతమంది సిబ్బంది ఈ వ్యవహారం నడుపుతున్నట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని ఇవ్వడానికి కొంతమంది సిబ్బంది వ్యతిరేకత చూపించిన కూడా రాబోవు రోజుల్లో వారి చేతిలో ఏదో ఒక బిల్లులు కొర్రె ఏస్తారేమో అని భయంతో పాటు ప్రతి రోజు కార్యాలయాల చుట్టూ ఎక్కడ తిరిగాల్సి వస్తుందోనని ఎంతో కొంత చెల్లించడానికి సిద్ధపడుతున్నాడు. ఉద్యోగికి రావలసిన బకాయిలు సి ఎఫ్ ఎం ఎస్ నందు పొందుపరిస్తే చాలు ప్రభుత్వము మొతాలను విడుదల చేసినప్పుడు తమ అకౌంట్లో జమ అవుతాయని వారు అడిగిన మొత్తాన్ని ఉద్యోగులు ఇబ్బంది పడుతూ వాళ్ళు అడిగిన డబ్బును ఇవ్వడానికె సిద్ధపడుతున్నాడు.

ఆర్టీసీ ఎంప్లాయిస్ కు గతంలో కార్పొరేషన్ ఉన్నప్పుడు రిటైర్డ్ అయిన రోజే టోటల్ పేమెంట్ కార్పొరేషన్ వారు పదవి విరమణ ఉద్యోగికి వారికి రావాల్సిన మొత్తం అందజేసేవారు. ఇప్పుడు ప్రభుత్వం ఆయన తర్వాత కచ్చితంగా ట్రెజరీకి వెళ్లాల్సిన అవసరం వచ్చిందని అక్కడ పదివేల రూపాయలు ఫిక్సిడ్ చేసి పెట్టారని ఆ ఉద్యోగులు కూడా కొందరు వాపోతున్నారు. చిన్నా చితక ఉద్యోగులకు ఎప్పుడో మూడు నెలలకు ఒకసారి ఒకసారి జీతాలు వస్తే అందులో కూడా 200 300 వందల రూపాయలు కూడా ఒక్కొక్కరితో డిపార్ట్మెంట్ల వారికి వసూలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహానుభావులుగా తయారైపోయారని ప్రతి ఉప ఖజానా శాఖ కార్యాలయంలో తన పెన్షన్ బకాయిలు పొందడానికి రు 10వేలు ధర నిర్ణయించడం పట్ల ఉద్యోగి లోలోపల కృంగిపోతున్నాడు.

# ఎవరికి ఎలాంటి మొత్తం అవసరం ఇవ్వాల్సిన అవసరం లేదు..

## డి టీ ఓ. జి.రమణయ్య



ఆనంత కలెక్టరేట్, ఆగస్టు 08:( అనంత సూర్య ): పదవి వివరమున పొందిన ఉద్యోగులు తమ బకాయిలను పొందడానికి ఎవరికి ఎలాంటి మొత్తాలను ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడైనా, ఏ కార్యాలయ సిబ్బంది అయినా డబ్బులు డిమాండ్ చేసినట్లయితే తన ను నేరుగా కలిసి తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు ఎవరైనా అలా డబ్బులు అడిగినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పెన్షనర్లను ఈ విషయంపై అవగాహన కల్పించడానికి ఈ నెల 9వ తేదీన ఎన్జీవో హోం నందు వారితో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇకపై పెన్షనర్లు ఎవరికి ఎలాంటి మొత్తం చెల్లించరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ కార్యక్రమం...

## - పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం : ఆగస్టు 08 (అనంత సూర్య) : వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవితాన్ని గడిపినప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయం అనే సందేశంతో ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం 1938లో ప్రారంభమై దాదాపు తొమ్మిది దశాబ్దాలుగా కేవలం ఆధ్యాత్మిక చింతనకే పరిమితం కాకుండా వ్యక్తి నిర్మాణం, కుటుంబ నిర్మాణం, సమాజ నిర్మాణం కోసం విశేష సేవలు అందిస్తోందని మంత్రి కొనియాడారు. సమాజంలో ప్రతి పని చేయడానికి దీంతో నాకు ఏం లాభం? అనే స్వార్థపూరిత ఆలోచన పెరుగుతున్న సమయంలో ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా సమాజం సంతోషంగా ఉంటే చాలని భావిస్తూ సేవ చేస్తున్న బ్రహ్మకుమారి సంస్థల సేవలు ఎంతో గొప్పవని అన్నారు. ఇటువంటి నిస్వార్థ సేవా సంస్థలు సమాజ నిర్మాణంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. నేటి సమాజంలో వ్యసనాలు విస్తరిస్తున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని,




మద్యం, బీడి, సిగరెట్, గుట్కా, గంజాయి, డ్రగ్స్‌తో పాటు ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ వ్యసనం కూడా పిల్లలు, యువతపై ప్రభావం చూపుతోందని తెలిపారు. వ్యసనాల వల్ల వ్యక్తి శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యం, చదువు, ఉద్యోగం, కుటుంబ జీవితం, సామాజిక జీవితం కూడా దెబ్బతింటాయని తెలిపారు. యువత శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే దేశం తన డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను సద్వినియోగం చేసుకోగలదన్నారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు, చదువుపై ఆసక్తి తగ్గడం, మానసికంగా ఇబ్బందులు కనిపించడం వంటి విషయాలను తల్లిదండ్రులు గమనిస్తూ అవసరమైన సమయంలో కౌన్సెలింగ్, వైద్య సహాయం అందించాలని సూచించారు. వ్యసనానికి గురైన వారిని కేవలం నేరస్తులుగా చూడకుండా, అవసరమైన వారికి కౌన్సెలింగ్, కుటుంబ కౌన్సెలింగ్, గ్రూప్ కౌన్సెలింగ్, వైద్య చికిత్స, పునరావాసం అందించి తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడం కూడా ప్రభుత్వ బాధ్యతలో భాగమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి, డిఎస్పి బివి జగన్నాథ్ రాజు, నిర్వాహకులు సోదరి రాధా, సోదరి శారద, సోదరి కల్పన, గోపి సోదరుడు, బ్రహ్మకుమారి సోదర సోదరీమణులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం 2026 సందర్భంగా గిరిజన భవన్‌లో ఘనంగా వేడుకలు

అనంత కలెక్టరేట్ , ఆగస్టు 08,( అనంత సూర్య) ప్రపంచ ఆదివాసీ దినోత్సవం -- 2026 సందర్భంగా అనంతపురం జిల్లాలోని గిరిజన ప్రజల ఐక్యత, ఆత్మగౌరవం, హక్కులు, సంస్కృతి మరియు సమగ్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా 2026 ఆగస్టు 09వ తేదీ ఆదివారం ఉదయం 10.00 గంటలకు అనంతపురం పాత పట్టణంలోని గిరిజన భవన్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా యంత్రాంగం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా జిల్లాలోని గా ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, గా ఉద్యోగులు, గా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు మరియు గిరిజన సమాజానికి చెందిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా యంత్రాంగం కోరింది. అనంతపురం జిల్లాలోని ప్రతి గా ప్రజాప్రతినిధి, గిరిజన నాయకుడు, గా ఉద్యోగి, గిరిజన సంఘాల ప్రతినిధి మరియు ప్రతి గిరిజన కుటుంబం నుండి ప్రతినిధులు తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా యంత్రాంగం పిలుపునిచ్చింది. కార్యక్రమ వివరాలు తేదీ: 09-08-2026 (ఆదివారం) సమయం: ఉదయం 10.00 గంటలకు వేదిక: గిరిజన భవన్, పాత పట్టణం, అనంతపురం ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, గిరిజన ఐక్యతను చాటాలని జిల్లా యంత్రాంగం తరఫున కోరడమైనది.

# మీడియాకు ఇక స్మార్ట్ అక్రిడిటేషన్

## క్యూఆర్ కోడ్ డిజిటల్ పాస్‌తో క్షణాల్లో జర్నలిస్టుల గుర్తింపు.... నకిలీ జర్నలిస్టులకు చెక్




నెల్లూరు : ఆగస్టు 08. (అనంత సూర్య) మీడియా ప్రతినిధుల గుర్తింపు ప్రక్రియను మరింత పారదర్శకంగా,వేగవంతంగా, సురక్షితంగా మార్చేందుకు నెల్లూరు ఎస్పీ డా.అజిత క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ మీడియా అక్రిడిటేషన్ వ్యవస్థను ప్రారంభించారు. ప్రత్యేక క్యూఆర్ కోడ్ డిజిటల్ పాస్ ద్వారా జర్నలిస్టుల వివరాలను క్షణాల్లో ధృవీకరించే సదుపాయం కల్పించారు. దీంతో నకిలీ మీడియా పాస్‌లకు అడ్డుకట్ట పడనుంది. మీడియా మిత్రుల అభ్యర్థన మేరకు నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో క్యూఆర్ కోడ్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ చెప్పారు.ఇదే తరహా స్మార్ట్ మీడియా అక్రిడిటేషన్ విధానాన్ని తిరుపతిలోనూ ప్రారంభించనున్నట్లు సమాచారం.

# తెలంగాణ వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు సిబ్బంది ఎక్కడ

ఖమ్మం ఆగష్టు 8 అనంత సూర్యప్రతినిధి: రోగులకు వైద్యం అందకపోతే బాధ్యత ఎవరిది తక్షణ తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలి. బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి దారేల్లి రమేష్ డిమాండ్ఈ రోజు జరిగిన విలేకరుల సమావేశంలో దారేల్లి రమేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యం కోసం వచ్చే పేద, సామాన్య ప్రజలకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉండటం లేదనే అయన అన్నారు,రోగులు గంటల తరబడి ఆసుపత్రుల్లో వేచి ఉండాల్సి రావడం, సంబంధిత వైద్యుడు అందుబాటులో లేకపోవడం, అత్యవసర సమయాల్లో సరైన వైద్య సేవలు అందకపోవడం వంటి పరిస్థితులు అనేకం జరుతున్నవి అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న పీ హెచ్ సి లలో డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండడం లేదు,మరియు డ్యూటీ టైం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉండాల్సిన డాక్టర్లు అసలు రోగులకు అందుబాటులో ఉండడం లేదు.అసలు డాక్టర్లు వస్తే వస్తారు లేకపోతే లేదు,వారు రాకపోగా అక్కడే లోకల్ గా ఉన్న మెడికల్ ఆఫీసర్స్ మే-




నేజ్మెంట్ తో మేనేజ్ చేసుకుని విధులకు రాకపోవడం వలన తిరుమలాయపాలెం, నెలకొండపల్లి,మధిర,సత్తుపల్లి, తదితర పి హెచ్ సి లలో రోగులకు డాక్టర్ అందుబాటులో లేకపోవడం వలన అనేక మంది రోగులు ఇబ్బంది పడుతున్నారు, ఈ డాక్టర్స్ ఖమ్మంలో మరియు మధిర లో ప్రైవేట్ హాస్పిటల్ లో మరియు వివిధ క్లినిక్ లలో విధులు నిర్వహిస్తూ లక్షలలో డబ్బులు సంపాదిస్తున్నారు,చిన్న మధ్యతరగతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమాజం ప్రభుత్వ ఆసుపత్రిలోకి పోతే డాక్టర్స్ లేకపోవడం వలన వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారు, ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేయించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు,ప్రతి హాస్పిటల్లో సరైన ఫార్మసీలు కూడా అందుబాటులో ఉండడం లేదు అదే విధంగా ప్రతి పీ హెచ్ సి లలో పారిశుధ్య లోపం చాలా స్పష్టంగా కనిపిస్తున్నది.

అందువల్ల మెడికల్ సూపరింటెండెంట్ మరియు సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే

వైద్యులు, నర్సింగ్ మరియు ఇతర సిబ్బంది హాజరు రిజిస్టర్లు, బయోమెట్రిక్ హాజరును పరిశీలించాలి.

డ్యూటీ రోస్టర్‌కు అనుగుణంగా ఎవరు విధుల్లో ఉన్నారో తనిఖీ చేయాలి.అత్యవసర విభాగం, వార్డుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి.

రాత్రి వేళల్లో డ్యూటీ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నారా పరిశీలించాలి. రోగులు, వారి బంధువుల నుంచి ఫిర్యాదులను నేరుగా స్వీకరించి విచారణ చేయాలి.విధుల్లో నిర్లక్ష్యం లేదా అనధికార గైర్హాజరు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. సిబ్బంది కొరత ఉన్న ఆసుపత్రుల్లో అవసరమైన పోస్టులను తక్షణం భర్తీ చేయాలి.

మధిర, సత్తుపల్లి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

# సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

ధర్మవరం : ఆగస్టు 08 (అనంత సూర్య) పట్టణంలోని ధర్మారం కోర్టులో



సెప్టెంబర్ 12వ తేదీన జాతీయాల్లో కదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ నందిని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకట హరీష్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రాజశేఖర్ సంయుక్తంగా తెలిపారు.అనంతరం వారు కోర్టు పరిధిలోని పోలీసు అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. పోలీస్ అధికారులు తమ స్టేషన్ పరిధిలో చాలాకాలంగా పెండింగ్ లోఉన్న కేసులు, రాజీ అయ్యే కేసులను గుర్తించి, లోక్ అదాలత్ లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 12వతేదిన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

